


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 03 నవంబర్ 2025 పేజీలు 8


## ఆధునిక సాంకేతికతతో అక్రమాలకు చెక్



**తేమ శాతాన్ని తగ్గించేందుకు 'ప్యాడీ డ్రయర్'**

**కొనుగోళ్లలో బినామీలకు చెక్ పెట్టేందుకు ఐరిస్ విధానం**

**సన్నరకం ధాన్యం నాణ్యతను కొలిచేందుకు గ్రెయిన్ కాలివర్ పరికరం**

మేజర్ న్యూస్, నల్లగొండ ప్రతినిధిః

**అన్నదాతలు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాల కట్టడికి అధికారులు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. తేమశాతాన్ని తగ్గించేందుకు.. రైతులు కేంద్రాలకు తెచ్చిన ధాన్యంలో తేమ శాతాన్ని తగ్గించేందుకు ఈసారి 'ప్యాడీ డ్రయర్'ను వాడుతున్నారు. ఈ యంత్రం రెండున్నర గంటల్లో 20 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆరబెడుతుంది.**

**బినామీలకు చెల్లు చీటి..**

ఈసారి ధాన్యం కొనుగోళ్లలో బినామీలకు చెక్ పెట్టేందుకు ఐరిస్ విధానాన్ని అమలు చేస్తున్నారు కేంద్రాలనుంచి లారీల్లోధాన్యాన్ని పంపేసమయంలో ఓటీపీ పంపి ట్రక్‌షీట్‌ను మిల్లుకు పంపేవారు. ఈసారి క్రయ విక్రయాలన్నీ కనుపాపల ఆధారంగా సాగనున్నందున బినామీ దందాలకు అడ్డుకట్ట పడనుంది.

**గ్రెయిన్ కాలివర్‌తో గుర్తింపు..**

కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పక్కాగా జరిగేలా సాంకేతిక విధానాన్ని అమలు చేసేందుకు సర్కార్ మార్గదర్శకాలను జారీ చేసింది. నిరుడు ఐరిస్ పరికరాలను పంపిణీ చేసినా ఎక్కడా ఉపయోగించలేదు. ప్రభుత్వ ఆదేశాలతో ఈ సారి కేంద్రాల నిర్వాహకులకు వాటిని అందజేస్తున్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తోంది. సన్నరకం ధాన్యం నాణ్యతను కొలిచేందుకు గ్రెయిన్ కాలివర్ అనే పరికరాన్ని వినియోగిస్తున్నారు. దీనితో గింజ నిడివి, వెడల్పులను కొలుస్తారు. పొడవు 6 మి.మి.ల కంటే తక్కువ, వెడల్పు 2 మి.మి.ల కంటే తక్కువగా ఉంటేనే సన్నాలుగా నిర్ధారిస్తారు.

**టోకెన్లతోనే..**

ఏవోలు టోకెన్లను జారీ చేశాకే కొనుగోలు చేస్తారు. నిబంధనల మేరకు నిర్ణీత తేమశాతం ఉంటేనే అనుమతి ఇస్తారు. ధాన్యం తెచ్చేటప్పుడు రైతులు ఆధార్, బ్యాంకు పాసు పుస్తకం, పట్టాదారు పాసు పుస్తకం నకళ్లను తీసుకొచ్చి నిర్వాహకులకు ఇచ్చి ఓపీఎంఎస్‌లో వివరాలను సరి చేసుకోవాలి.

## ప్రభుత్వ సహకారంతో ఉద్యోగుల సమస్యలకు మోక్షం

- భూమి ఉన్నంత వరకు రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉంటుంది
- రెవెన్యూ ఉద్యోగులకు 2026 పదోన్నతుల సంవత్సరం అవుతుంది
- రాష్ట్ర రాజధానిలో రెవెన్యూ క్లబ్ నిర్మాణం
- రెవెన్యూ ఉద్యోగుల డిమాండ్ల సాధనే టీజీటీఏ,టీజీఆర్ఎస్ఏ లక్ష్యం
- సమిష్టి నిర్ణయాలతోనే ముందుకు వెళ్దాం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు వి లచ్చిరెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః

ప్రభుత్వ సహకారంతో రెవెన్యూ ఉద్యోగుల సమస్యలకు మోక్షం లభిస్తుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు వి లచ్చిరెడ్డి అన్నారు.భూమి ఉన్నంత వరకు రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉంటుందని, రెవెన్యూ ఉద్యోగులకు 2026 పదోన్నతుల సంవత్సరం అవుతుందన్నారు.ంవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధనే టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ లక్ష్యం అని ఆయన అన్నారు.

(పూర్తి వార్త 2వ పేజీలో)

## యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః



కార్తీక మాసం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవ స్థానానికి భక్తులు పోటెత్తారు. ఉదయం వేకువ జాముతో మొదలైన కైంకర్యాలు రాత్రి శయనోత్సవంతో ముగిసాయి. కార్తీక మాసం ఆదివారం సెలవు దినం కావడంతో హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. శివాలయం, కార్తీక దీపారాధన, వ్రత మండపాలతో పాటు కొండపై ఎక్కడ చూసినా భక్తుల సందడే కనిపించింది. కల్యాణకట్ట, పార్కింగ్ ఏరియా, బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు రద్దీగా మారాయి. దీంతో స్వామివారి దర్శనానికి 2గంటలు. స్పెషల్ దర్శనానికి గంటకు పైగా సమయం పట్టింది. యాదగిరిగుట్టలో కార్తీకశోభ సంతరించుకుంది. భక్తులు కార్తీక దీపాలు వెలిగించుకోవడానికి కొండపైన ప్రధానాలయ ప్రాంగణం, శివాలయం, కొండ కింద వ్రత మండపం, వైకుంఠ ద్వారం చెంత, లక్ష్మీపుష్కరిణి వద్ద దీపారాధన, స్టాళ్లు ఏర్పాటు చేశారు. భక్తులు కుటుంబ సమేతంగా కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

# ప్రభుత్వ సహకారంతో ఉద్యోగుల సమస్యలకు మోక్షం




**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**

ప్రభుత్వ సహకారంతో రెవెన్యూ ఉద్యోగుల సమస్యలకు మోక్షం లభిస్తుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు వి లచ్చిరెడ్డి అన్నారు. భూమి ఉన్నంత వరకు రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉంటుందని, రెవెన్యూ ఉద్యోగులకు 2026 పదోన్నతుల సంవత్సరం అవుతుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధనే టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ లక్ష్యం అని ఆయన అన్నారు. తెలంగాణ తహశీల్దార్ల సంఘం (టీజీటీఏ), తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం యాదాద్రిలో వి.లచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో లచ్చిరెడ్డి మాట్లాడుతూ జీపీవోలు వచ్చాక ప్రజలకు, రైతులకు రెవెన్యూ సేవలు పెరిగాయన్నారు. సమీప భవిష్యత్తులో రెవెన్యూ ఉద్యోగులకు పదోన్నతులు వస్తాయని, త్వరలోనే 100 మందికి పైగా ఎమ్మార్వో లు డిప్యూటీ కలెక్టర్లు కాబోతున్నారన్నారు. రెవెన్యూ డిపార్ట్మెంట్ ను కపడుకుంటూనే రెవెన్యూ, ప్రభుత్వ ఉద్యోగుల, ప్రజల సంక్షేమం కోసం మనం పాటుపడాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చేసిన ప్రతి తీర్మానాన్ని అమలు చేసేల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుందామన్నారు. 2026 జనవరి లో రెవెన్యూ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ ఉంటుందన్నారు. రెవెన్యూ ఉద్యోగులు బాధ్యత గా ఉద్యోగం చేయడంతో పాటు కుటుంబానికి సమయం ఇవ్వాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలో రెవెన్యూ హౌసింగ్ సొసైటీ కింద వెయ్యి ఎకరాలు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి జిల్లాలో రెవెన్యూ కార్యాలయాల నిర్మాణం కోసం ప్రయత్నాలు చేస్తామన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో రెవెన్యూ క్లబ్ కట్టుకోబోతున్నామని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు రెవెన్యూ శాఖ బలోపేతం అవుతుందన్నారు. జీపీవోలు, డీటీలు, డిప్యూటీ కలెక్టర్ల నియామకంతో పనిభారం క్రమంగా తగ్గుతుందన్నారు. సమిష్టి నిర్ణయాలతోనే మనం ముందుకు వెళ్దామని లచ్చిరెడ్డి పిలుపునిచ్చారు.

**ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించిన అంశాలు..**

గత సంవత్సరంలో టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ చేసిన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాలపై అధ్యక్షులు రాములు, బాణాల రాంరెడ్డి వార్షిక నివేదికలను సమర్పించారు. అలాగే రెవెన్యూ ఉద్యోగుల పదోన్నతులు, ప్యానెల్‌లు, బదిలీలపై, రెవెన్యూ అసోసియేషన్ భవనాల కోసం భూముల గుర్తింపు, కేటాయింపుపై, ప్రభుత్వ ఉద్యోగుల హౌసింగ్ పాలసీ, నగదు రహిత చికిత్సపై, రెవెన్యూ శాఖ, భూభారతిపై టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చే అంశాలపై ప్రధానంగా చర్చించారు. అలాగే తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు, తహసీల్దార్ వాహనాలకు రవాణా నిధులు విడుదల, కారుణ్య నియామకాలకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యోగుల జేఏసీ కో చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కేతావత్ రామకృష్ణ, టీజీటీఏ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాకా, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.బిక్షం, టీజీటీఏ అసోసియేట్ అధ్యక్షులు చల్లా శ్రీనివాస్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి.రాధ, టీజీఆర్ఎస్ఏ మహి ళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, సెక్రటరీ జనరల్ ఫూల్ సింగ్ చౌహాన్, ఆరేటి రాజేశ్వర్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర కోశాధికారి మల్లేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ అధ్యాయ శ్రీనివాస్, సీసీఎల్ఏ యూనిట్ అధ్యక్షులు రాంబాబు, సీసీఎల్ఏ యూనిట్ ప్రధాన కార్యదర్శి, చైతన్య క్రిష్ణ, ఆర్డీఓలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి డీఎస్ వెంకన్న, మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, యాదాద్రి భువనగిరి జిల్లా టీజీటీఏ అధ్యక్షుడు పొదిల రవికుమార్, ప్రధాని కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, టీజిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కొండం వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.పల్లవి, ఆర్డీవోలు కృష్ణారెడ్డి ,జగన్నాథ్ రావు, శేఖర్ రెడ్డి , శ్రీనివాస రావు, జిల్లా తహసిల్దార్లు గణేష్, దశరథ ,ఆంజనేయులు జల కుమారి, లావణ్య, బ్రహ్మయ్య , ఇతర జిల్లాలు ఆర్డీవోలు33 జిల్లాల నుంచి టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో ఆదివారం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు స్వామి వారికి పట్టు పితాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో పరిమళ భరిత పుష్పమాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం అర్చక స్వాములు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో జయవీర్ రెడ్డి

**హాలియా మేజర్ న్యూస్:**



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ కి నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ హాలియా కార్యకర్తలు, యూసుఫ్ గూడ డివిజన్ నందు గడపగడపకు వెళ్లి హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేయాలని. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, చింతల చంద్ర రెడ్డి, ఎడవెల్లి నరేందర్ రెడ్డి, మజాహార్ మొయినుద్దీన్, పొదిల కృష్ణ, మదన్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గౌస్, రాజేందర్ రెడ్డి, జగన్, భానుచందర్ రెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ, అమరేందర్ రెడ్డి, రంజిత్, సింగారపు నాగేష్, పోలే మధు, అంజి,విగ్నేష్, లింగారెడ్డి, రజిని పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా సైదాపురం సురేష్

**ఆలేరు,మేజర్ న్యూస్:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా సైదాపురం సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ కాంగ్రెస్ సమావేశం తాజా మాజీ అధ్యక్షుడు బుగ్గ నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రామశాఖ కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సైదాపురం సురేష్ అధ్యక్షుడిగా,సిరిగిరి సారయ్య వర్కింగ్ ప్రెసిడెంట్‌గా,కారె రమేష్, బోడ అశోక్ ఉపాధ్యక్షులుగా,వట్టెపు శ్రీశైలం ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు సైదాపురం సురేష్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తాను. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి అందరితో కలిసి పనిచేస్తాను. ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నాయకత్వంలో ఆలేరు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది అని తెలిపారు. తాజా మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్ సేవలను గుర్తిస్తూ ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీత శ్రీహరి,ఉపసర్పంచ్ సైదాపురం శాంతమ్మ, పాల సంఘం చైర్మన్ సుదగాని పరుష రాములు, గడ్డమీది నరేష్, బుగ్గ నవీన్, సీత సత్యనారాయణ, బోడ నరేష్, సిరిగిరి స్వామి, సూదగాని నవీన్, బుగ్గ ప్రవీణ్, సైదాపురం ప్రశాంత్, బోడ రఘుపతి, బోడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నిరసన

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**



నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా పట్టణ కేంద్రం లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరువురు అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి భారత దేశాన్ని అగౌర పరుస్తూ "పాకిస్తాన్ తన్నింది" అని పిచ్చి కూతలు కూస్తూ మాట్లాడడం భారతదేశ శక్తిని,సైన్యం ను అగౌరపరచే విధంగా ఉండడం అవమానకరం అని మాట్లాడడం జరిగింది. రేవంత్ రెడ్డి తక్షణమే ముక్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పాలకీడు మండల అధ్యక్షుడు రమావత్ నరీనాయక్, ఉరిమల్ల రామ్మూర్తి, తాళ్ల నరేందర్ రెడ్డి, ఏమి రెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఆకుల జగతయ్య, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, గంధం శావయ్య,మెట్టు మధు, వెన్నం సురేష్, బుస్స విమల, అంబటి నాగేశ్వరరావు , నారద మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

**రాజపేట, మేజర్ న్యూస్:**



విద్యుదాఘాతానికి గురై పాడి ఆవు మృతి చెందింది. ఈ ఘటన మండల పరిధిలోని నర్సాపూరం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు నీల నరసింహులు చెందిన పాడి ఆవు మేత మేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. రూ1 లక్ష నష్టం వాటిలిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు వాపోయాడు.

# రోడ్లు గుంతలమయం.. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**ఆలేరు, మేజర్ న్యూస్:**
గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో పూర్తి కావలసిన ఆలేరు రైల్వే గేట్ అండం పాస్ బ్రిడ్జి పనులు తీవ్ర నిర్లక్ష్యానికి గురైనట్లు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్స రం పూర్తయిన అండర్‌పాస్ బ్రిడ్జి ఇంకా పూర్తి కాలేదని,బ్రిడ్జికి ఇరువైపులా గుంతలతో నిండిన రహదారుల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని నాయకులు తెలిపారు.ఆదివారం నాడు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమో క్రసీ నేతలు ఆలేరు అండర్‌పాస్ బ్రిడ్జి పరిసర రహదారులను పరిశీలించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ మాట్లాడుతూ అండర్‌పాస్ బ్రిడ్జి పూర్తి కాకపోవడం వలన ప్రజలు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారు.ఆలేరు%-%హైదరాబాద్-వరంగల్ రూట్లలో ప్రయాణించే బస్సులు,వాహనాలు,కాలినడకన వెళ్లే ప్రయాణికులు గుంతల రహదారుల వలన ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంటనే చర్యలు తీసుకుని పనులను వేగవంతం చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి ,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్,మాజీ సర్పంచ్ కట్టా సమర



సింహారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి శ్రీనివాస్,తమ్మడి అంజయ్య, చిరబోయిన కొమురయ్య,గద్దం మంకయ్య,కుర్రి సత్యనారాయణ, అయిల యాకయ్య,కొమ్మిడి గోపాలరెడ్డి,ఇక్కిరి బీరయ్య,కల్లెపు నిషాంత్, చింతకింది సిద్దులు, కొమ్మిడి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వన మహోత్సవం

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**



నేరేడుచర్ల లోని ఎస్ఆర్ కే రెసిడెన్సి లోని 42 కుటుంబాల కుటుంబ సభ్యులతో మండలంలోని మూసీ నది తీరాన వేంచేసి ఉన్న సోమప్ప సోమేశ్వరాలయంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె రెసిడెన్సి పాలక మండల అధ్యక్షులు భువనగిరి అంజయ్య అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్, కొత్త లక్ష్మణ్, అరి బండి కిరణ్, సుంకర.క్రాంతి కుమార్, రావులపల్లి రోశయ్య, రాసంశెట్టి రాంబాబు, కందిబండ హరిబాబు,రామకృష్ణ,రవి, వెంకట సూరి, నరేందర్, ప్రదీప్తి, సులోచన, కుమారి, మధు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా లింగస్వామి

**మునుగోడు,మేజర్ న్యూస్:**



ధర్మ సమాజ్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడిగా మండలంలోని చొల్లేడు గ్రామానికి చెందిన బుడిగపాక లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆది వారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తలారి రాంబాబు ఆధ్వర్యంలో మునుగోడు మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు.ఉపాధ్యక్షులుగా బొజ్జ సైదులు,ప్రధాన కార్యదర్శి గా పందుల పాండు, కార్యదర్శులుగా కురుపాటి లక్ష్మయ్య,దండు వినయ్ , కోశాధికారిగా రాసమల్ల కృష్ణ యాదవ్,మండలం కమిటీ సభ్యులుగా అందు గుల రాజు,లక్ష్మణ్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్య క్షుడు బుడిగపాక లింగస్వామి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా న్నారు. ఈ కార్యక్రమంలోబీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రాఘ వేంద్ర యాదవ్ , మాల్గ యాదయ్యలు పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసారు. అందుకు నిరసనగా నార్కట్ పల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దహ నం చేయడం జరిగింది ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్ ఓబీసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్ మండల ఉపాధ్యక్షుడు నోముల రాజు ప్రధాన కార్యదర్శులు అక్కెన పల్లి సత్యయ్యబిళ్ళకంటి శ్రీకాంత్ సీనియర్ సిటిజన్ పొల్పాయి భాస్కర రావు కోషాధికారి తోటకూరి శివ కుమార్ యువ నాయకులు పాలకూర రమేష్, బొల్లెద్దు రామలింగం,దినేష్తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ప్రతి గడప, ప్రతి నోటా నవీన్ యాదవ్ పేరే వినిపిస్తుందని తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఆది వారం రోజు స్థానిక నాయకులు,ఆలేరు నియోజకవర్గ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి కాలనీ లో కలయా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. నవీన్ యాదవ్ గెలుపు ఖాయమన్నారు.

## 9న హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం

**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:**




గుర్రంపోడ్ మండలం తేనేపల్లి తండాలో నవంబర్ 9 వ తేదీన శ్రీ శ్రీ హను మాన్ గాయత్రి మహా యజ్ఞం నిర్వహించబడుతుందని హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తేనేపల్లి తండా తాజా మాజీ సర్పంచ్ వడిత్య నాగరాజు గురుస్వామి, వడిత్య యాదగిరి గురు స్వామి హనుమాన్ శక్తి జాగ రణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదివారం తెలిపారు.గుర్రంపోడు మండల కేంద్రం లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత

**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:**



ఇటీవల పాముకాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందిన భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన చెక్క రమేష్ కుటుంబానికి అండగా తమవంతు సాయంగా రమేష్ తో కలిసి పదవ తరగతి వరకు చదువుకున్న 2004-2005 బ్యాచ్ స్నేహితులు ఆదివారం రూ.50,000 ల ఆర్థిక సహాయా న్ని వారి సతీమణికి అందజేసి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో కొంగరి కిషోర్, నల్లగంటి ప్రకాష్, బూడిద హరిక్రాంత్, గుండ్ల మహేష్, చౌదరిమెట్టు కిషోర్ చారీ, చింతల కుమార్, మునుకుంట్ల కిరణ్, బొంగు కిరణ్, సురేపల్లి వెంకటేశ్వర్లు, దుబ్బాక గణేష్, గోదాస్ శంకరయ్య పాల్గొన్నారు.

## నిరుద్యోగులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:**



నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిండాముంచిందని, రాజీవ్ యువ వికాసం అటకెక్కిందని బిఆర్ఎస్ మండల కార్యనిర్వాహక కార్యదర్శి పర్వమోని సత్తయ్య అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పేరిట నిరుద్యోగుకు 50వేల నుండి 4 లక్షల వరకు రుణసదు పాయం కల్పిస్తామని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు . ఒకొక్కరికి దరఖాస్తుకు ఒక వెయ్యి రూపాయలు ఖర్చు అయినది రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల మందికి 160 కోట్ల రూపాయలు ఖర్చయ్యాయి కానీ 16 మందికి కూడా ఋణం ఇయ్యకుండా రాజీవ్ యువవికాస పథకాన్ని అటకెక్కిం చారన్నారు. రాజీవ్‌యువవికాసం పథకానికి బడ్జెట్లో 6వేలకోట్లు కేటాయించ మ న్నారు. ఆ 6వేల కోట్లు ఎక్కడకు మళ్లించారు తెల్పాలన్నారు. ప్రభుత్వం తక్ష ణమే నిరుద్యోగులకు ఋణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

## కరపత్ర ఆవిష్కరణ

**త్రిపురారం మేజర్ న్యూస్:**
ఈ నెల 09 న,జరగబోయే బీసీ,ఎస్సీ,ఎస్టీ-జేఏసీ ధర్మ యుద్ధ సభ కు బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరు తూ బీసీ,ఎస్సీ,ఎస్టీ - జేఏసీ త్రిపురారం మండల కమిటీ ఆధ్వర్యంలో కర పత్రం ఆవిష్కరించారు. తెలంగాణలో ఉన్న మూడున్నర కోట్ల మంది బీసీ,ఎస్సీ, ఎస్టీ బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజల సకల సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమే ఒక్కటే మార్గమని, బిసి, ఎస్సీ,ఎస్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్మ యుద్ధ సభని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మామిడి జగన్ ,కో ఇన్చార్జ్ రవి,సతీష్ గౌడ్, మండల అధ్యక్షుడు నరేష్ మం డల ఉపాధ్యక్షుడు నాగరాజ్, శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మోడల్ దేశానికి ఆదర్శం

## పేదరికం లేని రాష్ట్రంగా ప్రకటించే సత్తా మిగతా ప్రభుత్వాలకు ఉన్నదా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. జహంగీర్

**వలిగొండ, మేజర్ న్యూస్:**
పేదరికం లేకుండా నిర్మూలించగలిగిన కేరళ కమ్యూనిస్టుల పాలన దేశానికి ఆదర్శంగా మారిందని సిపిఎంరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో శివశక్తి మినీ ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షతన జరిగిన మండల స్థాయి యువ కమ్యూనిస్టుల సమావేశం కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలో సిపిఎం ఇతర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కొన సాగుతున్న కేరళ ప్రభుత్వం దేశంలోనే పేదరికం లేకుండా నిర్మూలించిన ఏకైక రాష్ట్రమని నేడు దేశానికి కమ్యూనిస్టుల పరిపాలన మోడల్ గా మారిందని అన్నారు దేశంలో 11యేండ్ల బీజేపీ పాలనలో పెరిగిన మతోన్మాద, పెట్టుబడి దారి,తిరోగమన భావాలు దేశ ప్రజలను తీవ్రంగా ఇబ్బందులు గురిచేస్తున్న ఈ సమయంలో కారు చీకటిలో కాంతిరేఖ లాగా వామపక్ష -కేరళ ప్రభుత్వం మోడల్ దేశానికి ఆదర్శంగా మారిందని అన్నారు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాల్లో పేదరికం లేని రాష్ట్రాలుగా ప్రకటించే దమ్ము సత్తా ఉందా అని ప్రశ్నించారు ఇది కేవలం కమ్యూనిస్టులకు మాత్రమే సాధ్యమవుతుందని ఆయన అన్నారు సామ్రాజ్యవాదానికి పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా ఇప్పటికే అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు అధికారాన్ని కావాలని ప్రజలు కోరుకుంటున్న తరుణంలో దేశంలోనే అవినీతి రహిత రాష్ట్రంగా పేదరికం నిరుద్యోగం లేని రాష్ట్రంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న కేరళ ప్రభుత్వం నిలవడం ప్రజలందరూ హర్షించదగ్గ విషయమని అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత




విద్యలో మత జోక్యాన్ని పెంచి భవిష్యత్ తరాలకు విద్యావేత్తలను అందించకుండా మత ఉన్మాదాన్ని పెంచి పోషిస్తుందని యువత శక్తిని నిర్వీర్యం చేసి ప్రశ్నించే తత్వాన్ని లేకుండా కుట్రలు చేస్తుందన్నారు యువతీ యువకులు కుల మత రాజకీయాలను నిర్మూలించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిఐటియు రాష్ట్ర నాయకులు గణపతి రెడ్డి,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, ఎస్ఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షులు వేములనాగరాజు, డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి, మైసొల్ల నరేందర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచందర్,దుబ్బ లింగం, కళ్లెం సుదర్శన్ రెడ్డి,సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,ఐద్వా మండల అధ్యక్షురాలు కర్నాటి మత్స్యారాణి, పిఎన్ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి,మండల అధ్యక్షులు రుద్రపల్లి రామలింగం,జిల్లా నాయకులు కొమ్ము స్వామి, ప్రజా సంఘాల నాయకులు సిర్పంగి స్వప్న,వడ్డెమాను మధు,ఆకుల రాజు,బొడ్డు శంకర్,ఆవనగంటి గణేష్, వేముల జ్యోతి బస్, భువనగిరి సాయి, మాంబోయిన ప్రశాంత్, దండు వేణు, తదితరులు పాల్గొన్నారు.

# రాం నారాయణకు నివాళి

**త్రిపురారం, మేజర్ న్యూస్:**



త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామంలో రాం నారాయణ తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా దుగ్గేపల్లి గ్రామంలో రాం నారాయణ విగ్రహానికి త్రిపురారం మండల బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ కామర్ల జానయ్య, మడుపు వెంకటేశ్వర్లు,కలకొండ వెంకటేశ్వర్లు,దుగ్గేపల్లి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకన్న, మేడారపు మట్టయ్య, పులిజాల విష్ణు కుమార్,చింతకాయల యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



నవంబర్ 7వ తేదీన హైటెక్స్‌లోజరుగబోయే భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకకు హాజరు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని బెంగుళూరు లో వారి నివాసంలో కలిసి వివాహ ఆహ్వానపత్రిక అందజేసి ఆహ్వానించారు.

# ప్రతి నిరుపేద కడుపు నిండా అన్నం తినాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్**
పట్టణంలోని 16 నెంబరు రేషన్ షాప్ వద్ద 30, 31వ వార్డు ప్రజలకు ప్రభుత్వం అందించిన ఉచిత సంచులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులుమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన సంచులు గత నెల రావడం జరిగింది అని అన్నారు. కానీ స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ రావడం వల్ల అట్టి పంపిణీ నిలిపివేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల కోడ్ ఎత్తివేయడం వల్ల అట్టి సంచులను ఆదివారం. సంబంధిత వార్డు నాయకులచే లబ్దిదారులకు అందించడం జరిగిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడు సన్న బియ్యం అన్నం తినాలని ఉద్దేశంతో సన్న బియ్యం అందిస్తున్నారని అన్నారు గత పది సంవత్సరాలలో రేషన్ కార్డు లేక పేదవాడు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి మూడు పూటలా కడుపునిండా అన్నం తినే విధంగా సన్న బియ్యం ఇస్తుందని అన్నారు ఇదే కాకుండా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు,500 కే గ్యాస్,10 లక్షల ఆరోగ్య శ్రీ,మహిళలకు ఉచిత బస్సు ఇలాంటి చాలా పథకాలు పేదవారికి చేరవేస్తుందని అన్నారు కాబట్టి ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్



కుమార్ రెడ్డి నిరంతరం పేద ప్రజల కొరకు శ్రమిస్తున్నారని వారు ప్రతి సంక్షేమ పథకం పేదవానికి అందాలని తాపత్రయ పడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి లయిక్ అహ్మద్ మాజీ కో ఆప్షన్ మెంబర్ ఆబేద్ ఆలి, షాదీఖానా చైర్మన్ ఎండి ఎజాజ్ సయ్యద్ అహ్మద్, ఎండి జబ్బార్ ఎండి.మన్సూర్ సయ్యద్ వాజిద్,అహ్మద్ బబ్బు,కాళీ తదితరులు పాల్గొన్నారు.

# కట్కూరి అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆలేరు, మేజర్ న్యూస్:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన కట్కూరి అంజయ్య కుటుంబాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, ప్రజల కోసం ఎల్లప్పుడూ కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుంది. అంజయ్య కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందించేందుకు కృషి చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లూరు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి,ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, గాజుల దశరద్, కట్కూరి రవి, గాజుల కరుణాకర్, కొల్లూరు కుమ్మరి సంగం నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అచ్చిని బిక్షపతి, కాంరాజు సురేష్, గాజుల కరుణాకర్ పాల్గొన్నారు.

# రహ్మత్ నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రచారం

**దేవరకొండ, మేజర్ న్యూస్:**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మత్ నగర్ డివిజన్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి మద్దతుగా ఇంటింటి ప్రచారంచేస్తూ, బస్తీలో ఉన్న చర్చిలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించారు. నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 02 పై ఉన్న చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఈ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ విస్తరణ, అభివృద్ధి పనుల గురించి తెలియజే శారు. జూబ్లీహిల్స్ ప్రాంతాన్ని మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతాం. రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, సీసీ కెమెరాలు, వైఫై జోన్లు అన్నీ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పెండింగ్లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

## స్కాలర్షిప్‌తో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు




**వలిగొండ, మేజర్ న్యూస్:**
పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ బకాయిలు ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం కనీసం 1200 కోట్లైనా విడుదల చేయాలని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి23 నెలలు గడుస్తున్నా తాము ఇచ్చిన హామీలను అమలు చేయలేదలన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ళ నుండి సుమారు 8 వేల కోట్లు పైగా బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత పారదర్శకంగా అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బకాయిలు దశలు వారీగా విడుదల చేస్తామని ఇప్పటి వరకు కనీసం వారు ఇచ్చిన టోకెన్లుకూడా నిధులు ఇవ్వలేదని తెలిపారు. విద్యాసంస్థలల యాజామన్యాలు బంద్ ప్రకటించి సంవత్సరం కాలంగా పోరాడితే 1200 కోట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వారు ఇచ్చినమాట కూడా నిలబెట్టుకోకుండా హామీ తప్పిందని అన్నారు. కనీసం యాజామన్యాలు ఫీజులు రాలేదని పేరుతో రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ ఫీజులు విద్యార్థుల నుండి బలవంతంగా వసూళ్లు చేస్తున్నారని పేద ఎస్.సి.,ఎస్టీ, వెనుకబడిన, మైనార్టీ వర్గాలు విద్యార్థుల లక్షలాది రూపాయలు చెల్లించాలని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని, ప్రభుత్వం విద్యార్థులకు భరోసా ఇచ్చేలా ఫీజుల చెల్లింపుకోసం గ్యారెంటీ ఇచ్చి జీ.వో. ఇచ్చివిద్యార్థులు భవిష్యత్ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి గా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండి, కనీసం ఇన్ని సంవత్సరాలు నుండి పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్చలు జరిపి ఈ సమస్యకు పరిష్కారం చేయాలని అన్నారు. నవంబర్ మొదటి వారంలో బకాయిలు విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరణ చేసి ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు... ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,నాయకులు ధరావత్ జగన్,పుట్టల ఉదయ్ జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్ మండల కార్యదర్శి మైసొల్ల నరేందర్, వేముల జ్యోతిబాస్ భువనగిరి సాయి సల్మాన్ దయ్యాల కార్తీక్ గణేష్ రాచమల్ల రాకేష్ పాల్గొన్నారు.

# అనుముల సత్తిరెడ్డిని కలిసిన బిజెపి మండల నాయకులు

**త్రిపురారం, మేజర్ న్యూస్:**



త్రిపురారం మాజీ మండలాధ్యక్షుడు స్వయం సేవకుడు రామ జన్మభూమి పోరాట సమయంలో 27 రోజుల పాటు జైలు శిక్ష గూడ అనుభవించిన త్రిపురారం కాషాయవాది అనుముల సత్తిరెడ్డిని బిజెపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా త్రిపురారంలో జరిగే స్థానిక ఎన్నికలకు వారి పూర్తి మద్దత్తు బీజేపీ పార్టీకి ఉంటుందన్నారు. కలిసినవారిలో మెరుగు మహేష్ , సీనియర్ నాయకులు కర్ర జానకి రాం రెడ్డి, దళిత మోర్చా మాజీ అధ్యక్షులు మేకల విజయ్ కుమార్,మండల ఉపాధ్యక్షుడు మేకల మధు,మామిడి మహేష్ , ఉర్దండు రామక్రిష్ణ,బూత్ అధ్యక్షుడు బోస్క నాగరాజు ఉన్నారు.

# నేడు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**వలిగొండ, మేజర్ న్యూస్:**
మండల పరిధిలోని వెంకటాపురం,గ్రామంలో కొలువైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలలోభాగంగా ఆదివారం ద్వారతోరణ, ధ్వజ కుంభ ఆరాధన, మూర్తి కుంభఆరాధన, చతుస్థానార్చన, నిత్యహోమాలు, పూర్ణాహుతి, శ్రీ స్వయం భూస్వామి వారికి నవకలశ స్నపనం నిర్వహించడ మైనది. తదుపరి హనుమత్ వాహనం మాడవీధులలో కళాకారుల నృత్య ప్రదర్శనలతో ఊరేగింపుచేసి బలిహరణం, నివేదన తీర్థప్రసాద గోష్టి నిర్వహించడమైనదని, శ్రీకార కూచిపూడి ఆర్ట్ అకాడమీ కళాకారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన తదుపరి వలిగొండకు చెందిన కళాకారులచే నరసింహస్వామి చెంచులక్ష్మి పరిణయం నిర్వహించడమైనదని, సోమవారం ఉదయం11.00 గంటలకు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుంది భక్తులందరూ శ్రీస్వామివారి కళ్యాణాన్ని వీక్షించి స్వామివారి కృపాకటాక్షములు పొందగలరని కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఇట్టి పూజాకార్యక్రమాలలో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి




దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి,, ధర్మకర్తలు శ్రీ అర్రూర్ వెంకటేష్, రేఖల ప్రభాకర్, శ్రీ బండి రవికుమార్, శ్రీ గుండు జగన్ మోహన్ రెడ్డి, శ్రీ ఈతాప రాములు, గ్రామ పెద్దలు, అర్చకులు, సిబ్బంది తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు..మన హక్కు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**




హైదరాబాద్ బంజారాహిల్స్ లోని కళింగ భవన్ లో బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదని, ఇది మా హక్కు అనే నినాదం తో బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు, బిసిల విద్య ఉద్యోగ, రాజకీయ ,రిజర్వేషన్లు 42:%సాధించడానికి ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని. బీసీ రిజర్వేషన్ సాధనకు అన్ని పార్టీలు అన్ని వర్గాలు ఒక్కటై ఐక్యమత్యంగాపోరాటంచేసి 42%శాతంరిజర్వేషన్లు సాధించుకుందాం అన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

**మునుగోడు,మేజర్ న్యూస్:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయ మని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వట్టికోటి శేఖర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో కేవలం ప్రచారమే చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించలేకపోయిందని ఎద్దేవా చేశారు. రోడ్లు పాడై, కాలువలు మూసుకుపోయి, తాగునీటి సమస్యలు తీవ్రరూపం దాల్చినకాని బిఆర్ఎస్ నేతలు కమీషన్లకోసం మాత్రమే పరుగుతీశారని ఆరోపించారు.జూబ్లీహిల్స్ వంటి ప్రాధాన్యత గల ప్రాంతం కూడా బిఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందన్నారు. అభివృద్ధి పేరుతో వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు ప్రకటించి, పనులు పూర్తి చేయలేదన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పరిపాలన అంటే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను



సత్వర పరిష్కారం చేసే నాయకుడిగా నిలిచాన్నారు. ప్రతి పేదవాడికి, మధ్యతరగతి కుటుంబానికి న్యాయం జరుగుతోందని ప్రజలు ఆనందంగా చెబుతున్నారనీ తెలిపారు. ఈ ప్రజా పాలనను మరింతబలోపేతం చేయడానికి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారని, ఆయన యువ నాయకుడిగా ప్రజా సేవకు అంకిత భావంతో ఉన్నారని అన్నారు.జూబ్లీహిల్స్ ప్రజలు ఈసారి మార్పు కోరుకుంటున్నారనీ చైతన్యవంతులు అని స్పష్టం చేశారు. ఇది కేవలం ఉప ఎన్నిక కాదనీ, ప్రజా పాలనకు ఓ మద్దతు అని తెలిపారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కొనసాగాలంటేచేయి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

**తుంగతుర్తి, మేజర్ న్యూస్:**



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు సందు వినోద్ తల్లి సందు ఎల్లమ్మ కొన్ని రోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఎల్లమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సహాయం ఇచ్చి, మీకు అండగా ఉంటాన న్నారు. నాన్నగారి బాటలో ముందుకు నడుస్తానని ప్రతి కార్యకర్త సహకారంముఖ్యమని అన్నారు.

# డిజిటల్ కరెన్సీ పేరుతో సరికొత్త దందా..!

## లాభాల ఆశ చూపి లక్షలు కాజేస్తున్న దళారులు
## చాపకింత నీరుల వ్యాపిస్తున్న వైనం..!

**మర్రిగూడ, మేజర్ న్యూస్:**



డిజిటల్ కరెన్సీ పేరుతో కొత్త దందాలు జరుగుతున్నాయని ఇటీవల వెలుగులోకి వచ్చిన కేసులు చూస్తే స్పష్టంగా తెలుస్తోంది. క్రిప్టోకరెన్సీ, డిజిటల్ రూపీ వంటి నూతన ఆర్థిక సాంకేతికతలను దుర్వినియోగం చేసి మోసాలు చేయడంలో కొన్ని సంస్థలు సరికొత్త పేర్లతో మనకు దర్శనమిస్తున్నాయి. డిజిటల్ కరెన్సీలో పెట్టుబడులు పెట్టండి అధిక లాభాలు పొందండి అంటూ మర్రిగూడ మండలంతో పాటు చుట్టుపక్కల మండలాలకు సైతం ఈ మాయా కేటుగాళ్లు వల విసురుతున్నారని తెలుస్తోంది. నగదు ఇస్తే డాలర్లు ఇస్తామని చెప్పడంతో అమాయకులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు అనే అత్యాశతో ఇక్కడ వైపు అడుగులు వేస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. డిజిటల్ కరెన్సీకి భారతదేశంలో అధికారికంగా గుర్తింపు లేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వం గానీ ఎలాంటి డిజిటల్ కరెన్సీకి అధికారిక అనుమతి ఇవ్వలేదు. ఇటీవల ఒక జిల్లాలో క్రిప్టో కరెన్సీ పేరుతో మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందా నడిపి కోట్ల రూపాయలు వసూలు అవినీతి బటబైలైన విషయం తెలిసిందే. అవినీతిపరులు గుర్తింపు లేని కంపెనీలు స్థాపించి బాగా లాభాలిస్తానని చెప్పి వారిని వలవేసి డబ్బు తీసుకుంటున్నారు. ప్రారంభంలో చిన్న మొత్తాల ద్వారా లాభాల ఆశ చూపి ఫైనల్ గా నిలువు దోపిడీకి గురికావాల్సిందే. పెట్టుబడిదారులను విదేశాలకు తీసుకెళ్లి, పెద్ద కంపెనీలను చూపించి ఆకర్షించడం ఈమధ్య పరిపాటిగా మారిపోయింది. ఇది కూడా ఒక డబుల్ ధమాకా లాంటి దందా అని చెప్పొచ్చని పలువురు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. వాస్తవాలను తెలుసుకోకుండా భారీ లాభాలు వస్తాయని గుర్తింపు లేని కంపెనీలతో పెట్టుబడి పెడితే నిండా మునుగుడు తప్ప చేసేదేముండదు. నమ్మదగిన స్నేహితులు పెట్టుబడులు పెట్టారని మనం ముందు కు పోతే అడ్డంగా మోసపోవాల్సిందే. క్షేత్రస్థాయిలో డిజిటల్ కరెన్సీ పై అవగాహన లేనివాళ్లే పెట్టుబడులు పెడుతున్నట్టు సమాచారం. గుర్తింపు లేని సంస్థల్లో డిజిటల్ కరెన్సీలో పెట్టుబడులు పెట్టాలని మీకు ఎవరైనా ఫోన్ చేస్తే పోలీసుల దృష్టికి తీసుకుపోవాలని మేధావి వర్గం సూచిస్తుంది.

## లైఫ్ స్టార్ హాస్పిటల్స్ ప్రారంభం

**చింతపల్లి, మేజర్ న్యూస్:**



చింతపల్లి మండల పరిధిలోని (మాల్) వేంకటేశ్వర నగర్లో లైఫ్ స్టార్ హాస్పిటల్స్‌ను మాజీ ఎమ్మెల్యే. రమావత్.రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల .వెంకటరెడ్డి ,కేతావత్ .భిల్యా నాయక్ చింతపల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పూల. యాదయ్య ముదిరాజ్,,, పీపుల్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ .భాస్కర్ , లైఫ్ స్టార్ హాస్పిటల్ మేనేజ్ డైరెక్టర్స్ పోలేపల్లి .వినోద్ కుమార్, డాక్టర్. శ్రీనివాస్, హాస్పిటల్‌యాజమాన్యం, గోడకొండ్ల,మాల్,వీటి నగర్ నాయకులు ,వివిధ పార్టీల నాయకులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య వృత్తి దైవంతో సమానం
## జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్

**మర్రిగూడ, మేజర్ న్యూస్:**



వైద్య వృత్తి దైవంతో సమానమని అంకితభావంతో పనిచేయాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన కమ్యూనిటీ హెల్త్ అధికారి సుజాత పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సుజాత 41 సంవత్సరకాలంలో ఏఎన్ఎం స్థాయి నుండి సూపర్వైజర్, పిహెచ్ఎన్ ,కమ్యూనిటీ హెల్త్ అధికారి వరకు అంచలంచలుగా ఎదిగి ప్రజలకు వైద్య సేవలు అందించారని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగావ్యవహరించి నిబద్ధతతో ప్రజలకు సేవలు అందిస్తే గుర్తింపు లభిస్తుందన్నారు. వైద్యాధికారులు, ఏఎన్ఎం సిబ్బంది సన్మాన గ్రహీత సుజాత దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిప్యూటీ డిప్యూటీ డిఎంహెచ్వో రవి, చండూరు డిప్యూటీ డిఎంహెచ్వో కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ దీపక్ , డాబీ శాలిని, డాబీ తరుణ్, ఏఎన్ఎం ఫైమీన్, అరుణ , జ్యోతి, శ్రీలక్ష్మి, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో
## కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు .ఆదివారం సిఐటియు మండల, పట్టణ మహాసభ మంచాల మధు ,వడ్డేపల్లి యాదగిరి అధ్యక్షతన నిర్వహించగా మహాసభలకు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాల కార్మికులను వెట్టి చాకిరి చేయించుకుంటూ వారి శ్రమ దోపిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని ,మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ,హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నూతన జాతీయ విద్యా విధానంలో అనేక మార్పులు చేస్తున్న విధానాన్ని రద్దు చేసుకోవాలని ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాట ు చేయాలని ప్రతిరంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈఎస్ఐ ,పీఎఫ్ సౌకర్యాలను కల్పించి ప్రతి కార్మికునికి కనీస వేతనం 26 వేల రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో కొమ్ము బాబు ,బుగ్గ లక్ష్మయ్య, అంజమ్మ, గాలయ్య, వెంకటేష్ ,నరసింహ ,సాలమ్మ పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి
## -ఎస్ ఐ ప్రవీణ్ కుమార్

**మునగాల, మేజర్ న్యూస్:**



మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా, ఈనెల 5వ తేదీన జరిగే కోదండరామస్వామి కళ్యాణం సందర్భంగా న్యూ జనరేషన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు,తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని,క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి క్రీడాకారుడు ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ వీరబోయిన వినోద్ .వీరబోయిన శ్రీను .వీరబోయిన ముత్తయ్య. మిడిసెనమెట్ల నరసింహారావు . కాశీ విశ్వనాథం .అల్లి చిన్న రామయ్య నరేష్ విజయ్ సతీష్.వీరబాబు .సాయి.మురళీ .రామయ్య . వెంకటేష్ . నరేష్ మరియు న్యూ జనరేషన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువతను నిర్వీర్యం చేస్తున్న
## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**మునుగోడు,మేజర్ న్యూస్:**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను నిర్వీర్యం చేస్తూ, భవిష్యత్తుకు దూరం చేస్తున్నాయని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా మండల అధ్యక్షులు బొడ్డుపల్లి నరేష్ జెండావిష్కరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా యువతను పక్కదారి పట్టేటటువంటి నిర్ణయాలు ప్రభుత్వాలు నెరవేరుస్తున్నాయని మండిపడ్డారు. ఈనెల ఏడో తారీఖు వరకు జరిగేటటువంటి డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలను గ్రామ గ్రామాన జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నవీన్, మల్లేష్, విజయ్,రాము,కోటేశ్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**

గరిడేపల్లి మండలం గ్రామంలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మండల పార్టీ మండల పార్టీ కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కారు నూతన ఆర్థిక విధానాలను చాలా వేగవంతంగా అమలు చేస్తూ కార్పొరేటర్లకు దేశ సంపదను దూషి పెడుతుందని అన్నారు .రోజువారి వాడుకునే నిత్యవసలు వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదలు కొనలేని పరిస్థితిలో ఉన్నారని వికసిత్ భారత్ అంటూ అందమైన పదాలు చెబుతూ ప్రజలను సమస్య ఊబిలోకి ముంచి వేస్తున్నారని అన్నారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో లక్ష మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు స్వామినాథన్ సిఫారసులు అమలు చేయడం లేదని స్వామినాథన్ కమిషన్ పంట ఉత్పత్తి కయ్యే ఖర్చు కంటే మరో 50% కలిపి ఇవ్వాలని స్వామినాథన్ సిఫారసులు చేస్తే చెత్తబుట్టలో వేశారని అన్నారు పంట నష్టాలు వస్తే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఎక్కడుందని ఎక్కడ అందిస్తున్నారని వివరాలు చెప్పాలన్నారు అన్నారు



ఈ కార్యక్రమంలో పందిరి వీరారెడ్డి మార్కపుడి వీరస్వామి పోలేపల్లి లచ్చయ్య నాగవల్లి రాంబాబు సిహెచ్ వెంకన్న మంగమ్మ చిలుక లక్ష్మమ్మ సైదమ్మ హుస్సేన్ అమ్మ రేవూరి సిన్ని సినపొంగు వెంకన్న చిలక ఉపేందర్ రాంబాబు జీలకర్ర పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

# నెరవేరిన రాములమ్మ సొంతింటి కల

## తాను నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటికి రాజ్ గోపాల్ రెడ్డిని తీసుకెళ్లిన రాములమ్మ

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి వెళ్లిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనుకోని అతిది ఎదురోచ్చిమరి తన ఇంటికి తీసుకెళ్ళింది..మొదటి విడత జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన బుర్ర రాములమ్మ తనకున్న స్థలంలో ఇంటిని నిర్మించుకుంటుంది. .ఇప్పటికే మూడు విడతలుగా 4లక్షలరూపాయలు రాములమ్మకు ప్రభుత్వం నుండి అందాయి. ఇంటినిర్మాణ పనులు కొనసాగుతున్నాయి..తాను మీ వల్లే ఇల్లు కట్టుకుంటున్నానని నా ఇంటికి మీరు రావాలని ఆనందంతో ఆత్మీయతతో అభిమానంతో పిలిచింది.రాములమ్మ పిలవగానే క్షణంఆలస్యం చేయకుండా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటికివెళ్లి ఇంటినిపరిశీలించి, ఎన్నిబిల్లులు వచ్చాయి ఎంత ఖర్చయిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు.. రాజ్ గోపాల్ రెడ్డి మీ



ఇంటి నిర్మాణం పూర్తవడానికి రెండు లక్షలు పంపిస్తానని మాట ఇచ్చాడు.. అక్కడే ఉన్న స్థానికనాయకులనురాములమ్మ ఇల్లు పూర్తయ్యేవరకు చూడాలన్నారు.

## విద్యార్థులకు స్వెటర్ల పంపిణీ

**మోటకొండూర్, మేజర్ న్యూస్ః**



మోటకొండూరు మండలం దిలావర్‌పూర్ గ్రామంలో బియాండోనర్ సంస్థ సహకారంతో ఆక్షన్‌ఎయిడ్ ఆధ్వర్యంలో యాభైమంది విద్యార్థులకు చలికాలం స్వేటర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బియాండోనర్ ఫౌండర్ శివమణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విద్యార్థులకు స్వేటర్లు, స్కూల్ బ్యాగులు పంపిణీతో పాటు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆక్షన్‌ఎయిడ్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ సురుపంగ శివలింగం మాట్లాడుతూ జిల్లాలో వెయ్యి మంది పిల్లలతో విద్యా, సృజనాత్మక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎల్‌ఆర్‌పి ప్రతినిధులు చంద్రకళ, శోభారాణి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఆలేరు, మేజర్ న్యూస్:**



నలభై ఏళ్ల తరువాత మళ్లీ ఒకే వేదికపై కలుసుకోవడం జీవితంలో మరచిపోలేని క్షణం అని శారాజీపేట పాఠశాల 1985%-%86 పదవ తరగతి పూర్వ విద్యార్థులు సైదా బేగం,పాములపర్తి రాంచంద్ర రెడ్డి,దయ్యాల దేవేందర్ లు ఆనందం వ్యక్తం చేశారు.ఆదివారం యాదాద్రి జిల్లా ఆలేరు మండలంలోని శారాజీపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది.చిన్ననాటి జ్ఞాపకాలను,ఆనంద క్షణాలను పునరావృతం చేసుకుంటూ పరస్పరం ఆప్యాయంగా మమేకమయ్యారు."ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి,సమాజానికి తిరిగి ఏదో ఒక విధంగా సేవ చేయాలి" అని వారు సంకల్పించారు.ఈ సంద ర్భంగా పాఠశాల గురువులను సన్మానించారు.కార్యక్రమంలో తమ్మలి ఆశయ్య, కాంద్రాజు సత్తయ్య,చెన్నోజు శ్రీనివాస్,దోడ కొండయ్య,మద్దెల శ్రీనివాస్, నవనీత,స్వరూప, కళాభాయ్,సయ్యద్ అబ్బాస్,నారాగోని శ్రీనివాస్,యాదిరెడ్డి, జిల్లా మణెమ్మ, దూడల శ్రీనివాస్,చంద్ర ఋషి,బత్తుల కొండల్ రెడ్డి,దూడల జంగయ్య,ఏంపల్లి నీలెంధర్ రెడ్డి,సాయిరెడ్డి మల్లారెడ్డి,హేమలత,ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## పేదింటి యువకుడి ప్రాణాలు కాపాడిన రాజ్ గోపాల్ రెడ్డి

**వైద్యానికి రూ.12.5లక్షల సాయం**

**విజయవంతంగా కామినేని ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి చికిత్స**

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు నెల్లి గణేష్(26) గత కొద్ది కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు.. కిడ్నీలు దెబ్బతిన్నాయని కిడ్నీ మారిస్తే కానీ బ్రతకడని డాక్టర్లు చెప్పారు.. కిడ్నీ మార్పిడి చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చవుతాయని కూడా చెప్పారు.. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అంత డబ్బు తమ దగ్గర లేకపోవడంతో భగవంతునిపై భారం వేసి రోజులు వెలదీస్తున్నారు. నెల్లి గణేష్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుండడంతో విషయాన్ని స్థానిక నాయకులు మునుగోడు శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే తన వ్యక్తిగత సిబ్బందిని ఆసుపత్రికి పంపించి కిడ్నీ మార్పిడి చికిత్స చేయడానికి కావలసిన ఏర్పాటు చూడాలని ఆదేశించారు. 12.50 లక్షల రూపాయలను కామినేని ఆసుపత్రికి చెల్లించి గణేష్ కు కిడ్నీ మార్పిడి చికిత్స చేయించారు.. చికిత్స అనంతరం ఆదివారం కామినేని ఆసుపత్రికి వెళ్లి గణేష్ బాగోగులు తెలుసుకున్నారు.గణేష్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## విద్యార్థుల సమస్యలపై దున్నపోతుకి వినతి పత్రం

**చిట్యాల,మేజర్ న్యూస్ః**




తెలంగాణ రాష్ట్రంలో 8 వేల కోట్ల పైచిలుకు ఫీజు రీయంబర్స్మెంట్ లు పెండింగ్లో ఉన్నవి అవి విడుదల చేయాలని కోరుతూ ఆదివారం వెలిమినేడు గ్రామంలో దున్నపోతుకు ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో వినతిపత్రం అందజేశారు . తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులను విద్యార్థులసమస్యలను అస్సలు పట్టించుకోకుండా దున్నపోతు లాగా వ్యహరిస్తున్నరని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్ లు, ఫీజు రీయంబర్స్మెంట్ లు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్ కోరారు .ఈ కార్యక్రమంలో వెలిమినేడు గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరూరి శివ ,శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

**చిట్యాల, మేజర్ న్యూస్ః**



యేండ్ల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను పాలక పక్షాలు కాలరాస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు జరిగిన సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కంద్ర ప్రభుత్వం కొత్త గా తీసుకవచ్చిన నాలుగు రకాల లేబర్ కోడ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక హక్కు లను కాపాడాలని కోరారు.ఏళ్ళ మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వివిధ ప్రజా సంఘాల, ట్రేడ్ యూనియన్ నాయకులు పబ్బు స్వామి, వడ్డెపల్లి శంకర్, సుక్క నర్సింహా,కల్లూరి నారాయణ రెడ్డి, పాల లక్ష్మయ్య,జనపాల జ్యోతి, సిరిపంగి యాదయ్య,అరూరి మల్లేష్,బద్దుల రమేష్, రుద్రవరం నర్సింహా, మేడి శోభ, బండారు శంకరయ్య , మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం సిఐటియు చిట్యాల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయగా, నూతన మండల కన్వీనర్ గా జిట్ట నగేష్ ను ఎన్నుకున్నారని వీరారెడ్డి తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**పెన్ పహాడ్, మేజర్ న్యూస్ః**



మండల పరిధిలోని నాగుల పహాడ్ గ్రామానికి చెందిన రాయిలి వెంకమ్మ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఒక క్వింటా బియ్యం , అందజేశారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులునారాయణ కృష్ణారెడ్డి, ఏపూరి నాగేష్, మీసాల సోమయ్య, మీసాల ఇంద్రయ్య, మీసాల నాగరాజు, ఆడెపు మహేష్ ,మామిడిమల్సురు, కామన్న ఎల్లయ్య, రాయలిలక్ష్మయ్య, బాలయ్య, పాల్గొన్నారు.

## సీసీఐ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

**చిట్యాల, మేజర్ న్యూస్ః**



సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తికి మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో గల ప్రగతి కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షానికి తడిసి దెబ్బతిన్న పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేసి సరైన మద్దతు ధర అందించేందుకు కృషి చేస్తుందన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పత్తిని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి తగిన మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాట%శీ% వెంకటేశం, శిశుపాల్ రెడ్డి, మారగోని ఆంజనేయులు, అంజిరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కండ్లు బాగుంటేనే ఏ పనైనా చేసుకోవచ్చు

## ఎవరు అధైర్య పడొద్దు
## కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తా
## వృద్ధులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా

చౌటుప్పల్, మేజర్ న్యూస్ :

మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తనమాతృమూర్తి కోమటిరెడ్డిసుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ నిర్విరామంగా నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఇప్పటికి తొమ్మిది ఉచిత కంటి వైద్య శిబిరాలలో 6618 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 1330 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేయించారు. ఆదివారం పదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ప్రారంభించారు...కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు. అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కండ్లు బాగుంటేనే ఏ పనైనా చేసుకోవచ్చన్నారు. ఎవరు అధైర్య పడొద్దు. కంటి సమస్యతో బాధపడితే ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తానని రాజగోపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫీనిక్స్




ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తోంది. ఈ పదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సక్సెస్ఫుల్గా నిర్వహించడానికి స్థానిక నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి అభిమానులు గత వారం రోజులుగా గ్రామాలలో ప్రచారం చేస్తూ కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించి ఆపరేషన్కు సెలెక్ట్ అయిన వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి పంపించారు.

# ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్

మండలంలోని అనంతారంలో వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ ,కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి అయిన యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అవేస్ ఉర్ రెహమాన్ చిస్తి హాజరై వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఫౌండర్ దరిపల్లి అనంత రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముందుగా వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ . వాత్సల్య కళాశాలలో సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు దేశ, విదేశాలలో స్థిరపడ్డారన్నారు. అంతేకాక, తమ విద్యార్థులకు ఆస్ట్రేలియా దేశంలోని మైటె అసోసియేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క టాఫే ప్రోగ్రామ్ ద్వార శిక్షణని ఇచ్చి అక్కడి పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. విద్యార్థులు ఇంకా ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని అన్నారు. అందుకు నిదర్శనం మన పూర్వ విద్యార్థులేనని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అవేస్ ఉర్ రెహమాన్ చిస్తి వి మాట్లాడుతూ , నా ఉన్నత విద్య మొత్తం, నా తొలి అడుగులు వాత్సల్య లోనే వేశానన్నారు..”విద్య అనేది కేవలం డిగ్రీ కాదు, అది జీవితాన్ని మార్చే ఒక శక్తివంతమైన సాధనం.”గతానికి వారధిగా, భవిష్యత్తుకు మార్గదర్శి




అన్నారు. ఈ సందర్భంగా వాత్సల్య పాలిటెక్నిక్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను స్నాతకోత్సవ వేడుకలలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఉర్రూతలు ఊగించాయి. ఈ కార్యక్రమంలో వాత్సల్య కళాశాల ప్రిన్సిపల్ బివి రెడ్డి,అకాడమిక్ డైరెక్టర్ సురేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నరేందర్ రెడ్డి, రామాంజనేయులు, నాగ మల్లేష్, శృతి, అనూష, రేఖ, వెంకట్, పరమేశ్వరి, నర్మద, బసవరాజు, నాన్ టీచింగ్ స్టాఫ్ గోపాల కృష్ణ, స్వాపిక, కావ్య, కల్పన మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

ఆలేరు,మేజర్ న్యూస్:

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీనగర్ కాలనీ,రహమత్ నగర్,బోరబండ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.గడపగడపకు తిరుగుతూ ప్రజలను చెయ్యి గుర్తుకు ఓటు వేయండి %-% అభివృద్ధి కొనసాగించండి అని కోరారు.ప్రచార కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రావు,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ,ఉమెన్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి,నవీన్ యాదవ్ భార్య వర్ష,పార్టీ నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీలం పద్మ మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపుతో స్థానికంగా ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని, యువతకు అవకాశాలు,మహిళలకు ప్రాధాన్యం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు.




## స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలి
## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, మేజర్ న్యూస్ః



మండలంలోని నిరుద్యోగ యువతకు స్థానికంగా ఏర్పాటు చేసిన పరిశ్రమ యాజమాన్యాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రైవేట్ పరిశ్రమలను రాష్ట్రానికి ఆహ్వానించి స్థానిక యువతకు ఉపాధి కల్పించేవిధంగాచర్యలు తీసుకుంటుందన్నారు.వెలిమినేడు గ్రామ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీలో పని చేసేందుకు స్థానికనిరుద్యోగ యువతను ఉద్యోగులుగా, కార్మికులుగా ఇతర కంపెనీ సిబ్బందిగా నియమించాలని అన్నారు. వెలిమినేడు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ కంపెనీ వల్ల ఎలాంటి పొల్యూషన్ లేకుండా స్థానిక ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించకుండా కంపెనీని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీకి చెందిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ రఘుమారెడ్డి, స్థానిక నాయకులు అంతటి నరసింహ గౌడ్, మారగొని ఆంజనేయులు గౌడ్, వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక వన భోజన మహోత్సవం

గరిడేపల్లి, మేజర్ న్యూస్ః



గరిడేపల్లి గ్రామంలో మేకపోతుల వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్తీక వన భోజనం మహోత్సవంలో పాల్గొన్న మహిళలు యువకుల మేకపోతుల కుటుంబాల వారికి చెందిన వారందరూ ఆదివారం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వనం మహోత్సవం సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రతి ఒక్కరు ఆటపాటలతో కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడా పోటీలు నిర్వహించారు. మేకపోతుల కుటుంబానికి చెందిన 40 కుటుంబాల వారు కార్తీక మాసం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఆటల పోటీలలో గెలుపొందిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మహిళలు యువకులు, చిన్నారు లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

పెన్ పహాడ్, మేజర్ న్యూస్ః

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది పెన్ పహాడ్ ఏఎస్ఐ రాములు తెలిపిన వివరాల ప్రకారం దూపహాడ్ గ్రామానికి చెందిన బిట్టు వీర భద్రయ్య చిన్నకుమారుడు అయిన అభివర్మ, వయస్సు:24 సం.లు ఇతను ఎలక్ట్రిషియన్గా పనులు చేస్తుంటాడు ఆదివారం ఉదయం గ్రామ శివారులో గల ట్రాన్స్ ఫార్మర్ లో ఫ్యుజ్ వైరు ను వేయుట కొరకు ఫ్యుజ్ వైర్ సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు అభివర్మకు విద్యుత్షాక్ తగిలి మరణించాడు. మృతుడి తండ్రి పిర్యాదు మేరకు ఏఎస్ఐ రాములు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు తెలిపారు.